www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 25, ఆగస్ట్ 2024 పేజీలు: 04



# గడువు తీరకముందే రైస్ మిల్లులపై దాడులెందుకు?

- అధికారుల తీరుపై రైస్ మిల్లర్ల అసహనం
- గడువు లోగా ధాన్యం అందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచన

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్, (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

గత ప్రభుత్వ హయాం నుంచి నేటి వరకు వరకు మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గడువు పూర్తి కాకముందే అధికారులు దాడులు చేయడమేంటని రైస్ మిల్లర్స్ మిగతా 2లో..



# ఒకే భూమిపై ఇద్దరి రిజిస్ట్రేషన్ కలకలం

ఫోకస్ న్యూస్, కుత్బుల్లాపూర్-ఆగస్ట్ 24:

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం కాలనీ లో ఒకే భూమి పై ఇద్దరి పేరు రిజిజిస్ట్రేషన్ కావడం తో ఇద్దరు గత కొన్ని రోజులు క్రితం కోర్ట్ లో కేసు వేయగా కోర్ట్ నిరాకరించడంతో ఇపుడు ఉన్న వ్యక్తి కి మున్సిపల్ కమిషనర్ సాయి బాబా నీ కలవగా మీరు నిర్మించుకోవచ్చు ఈగ అని చెప్పడంతో మరి మహద్ నజీర్ అనే వ్యక్తి భవనం నిర్మించ్యేడు. నిర్మితం అనంతరం ముందు ఉన్న వ్యక్తి కేసు వేయడం తో మున్సిపల్ సిబంది నోటీస్ ఇవకుండానే సూరారం పోలీస్ సిబ్బందితో వచ్చి నిర్మించిన భవనంని కూల్చివేయడం జరిగింది అందుకు కారణం ఐనా నజీర్ మీడియాతో మాట్లాడుతూ మాకు సాయి బాబా అనే మునిసిపల్ కమిషనర్ మోసం చేశాడు అతనిపై కఠిన చేర్యాలు తీసుకోవాలి అని కోరుతూ మాకు న్యామ్ చేయాలి అనే కోరుతున్నాం.



# శ్రీ పాతాల గంగ ఘాట్ రోడ్డుపై విరిగిపడ్డ కొండ చరియలు

- ప్రధాన రహదారి వెంట గోతిల మారిన వైనం..
- పట్టించుకోని ఆర్అండ్‌బి శాఖ అధికారులు..
- ఘాటు రోడ్డుపై అక్కడక్కడ ట్రాఫిక్ అంతరాయం



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, ఆగస్టు 24:

శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి మార్గం లోని పాతాళ గంగ ఘాటు మలుపుల దగ్గర విరిగిపడ్డ కొండ చరియలు. వాటిని తొలగించడంలో ఆర్అండ్‌బి శాఖ అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పాతాళగంగ ఘాటు రోడ్డు మలుపుల దగ్గర కొండ చరియలు విరిగి రోడ్డుపై పడడం జరిగిందని ఈగలపెంట, దోమలపెంట, మిగతా 2లో..



# శ్రీశైలం పాతాళ గంగ ఘాటు రోడ్డుపై విరిగిపడ్డ కొండ చరియలు





(మొదటి పేజీ తరువాయి..)

సున్నిపెంట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా భారీ వర్షాలకు రోడ్డు పక్కన పెద్ద పెద్ద గోతిల మారడంతో వాహనదారులు రోడ్డు దిగడానికి భయాందోళనకు గురవుతున్నారు. మరికొన్నిచోట్ల రోడ్డు అంచునా గోతిల కనపడుతూ దర్శనమిస్తున్నాయి. ఘాటు మలుపుల దగ్గర రోడ్డు వెంట పెద్దపెద్ద రాళ్లు రోడ్డుపైనే ఉన్నాయి. వాటిని తొలగించ డంలో ఆర్అండ్బి శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తిన ట్లుగా వ్యవహరిస్తు న్నారని వాహనదా రులు, గ్రామస్తులు ముక్తకంఠంతో కోడైకొస్తున్నారు. మరికొన్నిచోట్ల రోడ్డుపై చిన్న పార్టీ రాళ్లు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అంతరాయం తలెత్తుతుందని వాహన సోదరులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ఎంపి శాఖ అధికారులు శ్రీశైలం పాతాళగంగ ఘాటు మలుపులో రోడ్డు పరిసర ప్రాంతాల దగ్గర గోతిలా ఏర్పడ్డ దృశ్యాలను... రోడ్డుపై రాళ్లను... అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడ్డ వాటిని తక్షణమే తొలగించాలని పలువురు వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## గడువు తీరకముందే రైస్ మిల్లులపై దాడులెందుకు?

(మొదటి పేజీ తరువాయి..)

అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తీనేటి శేఖర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగింది. గడువు పూర్తి కాకముందే రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద అధికారులు పోలీసులతో కలిసి మా నివాసాలకు వచ్చి ఇళ్లల్లో ఉండే ఫ్రిడ్జ్ లు, ఏసీలు, టీవీలు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతరత్ర విలువైన సామాగ్రిని ఎత్తుకెళ్తుంటే తమకు అవమానకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విధించిన గడువు తర్వాత కూడా ధాన్యం చెల్లించకుంటే ఆ తదుపరి రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ప్రయోగించాల్సి ఉంటుంది. అందుకు అధికారులు విరుద్ధంగా వ్యవహరిస్తూ మాతో పాటుగా మా కుటుంబాలను మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారని వాపోయారు. అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్న తీరు వల్ల సమాజంలో తాము తలెత్తుకోలేకపోతున్నామని రికవరీ యాక్ట్ ను గడువు ముగిసిన తర్వాత ప్రయోగించాలని లేకుంటే మాకు జీవన్మరణ సమస్య తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో రైస్ మిల్లర్ల ఆందోళన వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరిస్తారని చెప్పారు. ధాన్యం సేకరణలో రాష్ట్రంలోని 33 జిల్లాలలో వనపర్తి జిల్లా చివరి నుంచి రెండవ స్థానంలో ఉండడం ఈ ప్రాంతానికి అవమానకరమని రైస్ మిల్లర్లు గ్రహించాలని సూచించారు. గడువులోపు ధాన్యాన్ని అందించేందుకు రైస్ మిల్లర్లు చొరవ చూపి ప్రభుత్వానికి సహకరించాలని అప్పటివరకు గడువుకు అనుగుణంగా నడుచుకోవాలని కలెక్టర్ ను కోరతానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ, కోశాధికారి పల్లెర్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- అన్నదాతల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- కాలువల నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి
- బుద్ధారం, గణపసముద్రం రిజర్వాయర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- నీటిపారుదల శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నదాతలు ఏదైనా సమస్య తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే ఆ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రస్తుతం చేపట్టే, గతంలో చేపట్టిన కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కర్నె తాండ లిఫ్ట్ కు సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గణపురం మండలం మామిడిమడ గ్రామ నేరేడు చెరువు పనులను వేగవంతం చేయాలన్నారు. మామిడి మాడ గ్రామానికి చూడాలన్నారు. కెనాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్లు కాలువలు పై బ్రిడ్జి నిర్మాణాల ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేయలన్నారు. %ణ8, ణ2, వీజీ%3, ఖాన్ చెరువు పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రేవల్లి మండలం తలుపునూరు తాండ 6%ూ% రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు. పంటకాల్వలను ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ స్వామి దేవాలయంలో జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మరియు చండీయాగ మహోత్సవ

మిర్యాలగూడ, ఆగష్టు 24 (నేటి ఫోకస్ న్యూస్)



వేములపల్లి మండలం బుగ్గబాయిగూడెం గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మరియు చండీయాగ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## పదర పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి

- కేజీబీవీ బాలికల పాఠశాల సందర్శన
- విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలి: అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ ఆగస్టు 24:

అచ్చంపేట డివిజనల్ డిఎస్పి శ్రీనివాస్ పదర మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు... క్రైమ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డుపైన డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ... హెల్మెట్ ధరించి వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పెట్టుకొని తీరాలని పోలీసులకు ఆదేశించారు. ఫిట్నెస్ లేని వెహికల్స్ లను రోడ్డుపైన నడిపితే తక్షణమే యాక్షన్ తీసుకొని సంబంధిఖులపై కేసు నమోదు చేయాలని సూచించారు. క్రైమ్కు సంబంధించిన కేసులను ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పోలీసులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైన వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. తధానంతరం అక్కడి నుండి రాయల గండిలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాల హాస్టల్లో డిఎస్పి సందర్శించారు. అక్కడ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది. కిచెన్ లోకి వెళ్లి విద్యార్థులకు ఎలాంటి ఆకుకూరలు వడ్డిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు కడుపునిండా నన్ను తో కూడిన ఆకుకూరలు, అన్నం పెట్టాలని హాస్టల్ సిబ్బందికి సూచించడం జరిగింది. విద్యార్థుల ఆహార భద్రత విషయంపై పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయులు, పోలీసులు ఉన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లు నందిని విక్రమార్క చేతుల మీదగా ట్రై సైకిళ్లు పంపిణీ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 24:

బోనకల్ మండలం కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క చేతులమీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో మరియు పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిందన్నారు. శనివారం నాడు మధ్యాహ్నం దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి(సి. జగన్) ఆగస్టు : 24

పటాన్ చెరు నుండి ఇంద్రేషాం మీదుగా దౌల్తాబాద్ వెళ్ళే అర్ అండ్ బి రోడ్డు విస్తరణ చేయాలని, గుంతలు పడిన రోడ్డు కు వెంటనే మరమ్మతులు చేయాలని నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంద్రేశం దర్గా వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంత లు గా మారిపోయిందని అన్నారు. ఈ ప్రాంతం రోజు రోజు కూ బాగా అభివృద్ధి చెందుతున్న దని అన్నారు.గుంతలుగా ఏర్పడడంతో అనేక ప్రమాదాలు



జరుగుతున్నాయి అని అన్నారు. ముత్తంగి రింగు రోడ్డు నుండి శివనగర్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ కోసం 20 కోట్ల రూపాయలు హెచ్ ఎమ్ డి ఎ ప్రతిపాదనలు పంపి, మంజూరు చేసిన పనులు ఎందుకు విస్తరణ పనులు చేపట్టడం లేదని అన్నారు.ప్రస్తుతం గుంతలు పూడ్చేందుకు 3 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపిన ఎలాంటి పురోగతి లేదని అన్నారు.అర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు మీద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు. భారీ వాహనాలు,బస్సులు,ఆటో,బైక్లు ఇతర వాహనాలతో నిత్యం రద్దీగా రోడ్డు వుంటుందని అన్నారు. గతం లో ధర్నా,నేడు సంతకాల సేకరణ కార్యక్రమాలు చేస్తున్నామని రోడ్డు విస్తరణ చెప్పట్టే వరకు పెద్దయెత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ సురేష్ కుమార్, సురేష్, వరప్రసాద్, శ్రీనివాస్, రాములు, రామకృష్ణ, సురేష్బాబు, సాగర్, నరేంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు, నవీన్ పాల్గొన్నారు.



## వికాస్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 24

డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. కృష్ణునికి పూజ అలాగే విద్యార్థుల నృత్య ప్రదరనలు, ఉట్టి కొట్టే విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కృష్ణుని జీవితం అతని బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నృత్యం ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని తహశీల్దార్ కు వినతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 24



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో శనివారం తొర్రూరు లో స్థానిక తహశీల్దార్ చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో,తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పోరేషన్ ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వివాహాలు చేయడం అభినందనీయం



## సామూహిక వివాహాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే శ్రీ గణేష్

సామూహిక వివాహల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 24:

సామాజిక బాధ్యతతో పేదింటి వారిని ఎంచుకొని సామూహిక వివాహలు చేస్తున్న పబ్బ శ్రీనివాస్ వాసవి దంపతులు సమాజానికి ఆదర్శప్రాయులని, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ అన్నారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సహకారంతో డైమండ్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో త్వరలో జరగబోయే సామూహిక వివాహాలకు సంబంధించిన బ్రోచర్ ను జంపన్న ప్రతాప్, ఇతరులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పబ్బ శ్రీనివాస్ నవంబర్ డిసెంబర్ మాసాలలో 116 జంటలకు పెళ్లి వేదికతో పాటు అన్ని ఏర్పాట్లు చేసి తమ సొంత ఖర్చుతో వివాహాలు జరిపిస్తున్నందుకు వారిని అభినందించారు. తాళిబొట్టు బంగారం వివాహ వేదికతో పాటు భోజన సౌకర్యం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. పేద ప్రజలకు సహాయం చేయాలన్న ముఖ్య ఉద్దేశంతో 116 జంటలకు వివాహాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో నిరుపేద ప్రజలు పెళ్లిళ్లకు అయ్యే ఖర్చును భరించలేక, ఆర్థిక స్థితి సరిగా లేని పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఇలాంటి సామాజిక దృక్పథంతో కూడుకున్న కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తన వంతుగా సహాయ సహకారాలు అందించడంతోపాటు ప్రభుత్వం తరపున షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, తేజ్ పాల్, సంకి రవీందర్, సదానంద గౌడ్, సాయి మనోజ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన పత్రికను పులిమామిడి రాజుకు అందజేసిన మార్కండేయ కాలనీవాసులు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ )ఆగష్టు :24

సదాశివపేట్ పట్టణంలో స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణ మాస బహుళ దశమి తేది : 28-08-2024 బుధవారం రోజున మార్కండేయ నగర్ కాలనీ, గ్రామం వెంకటాపూర్ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న , పెద్ద తేడాలు లేకుండా భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా పులిమామిడి రాజుగారు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, కాలనీవాసులు గంగారం, హరి, వీరేశం, సురేష్ , సదానందం, రామస్వామి, అరుణ్ కుమార్, గుజ్జరి నరేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికవరీ యాక్ట్ పై తహాసిల్దార్లు అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

తహ సిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వానికి రైస్ మిల్లర్స్ ధాన్యాన్ని చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటుందన్నారు.

ఈ యాక్ట్ ప్రకారం మొదటగా మొండిబకాయలు ఉన్న వ్యక్తికి ఫారం-%×% ద్వారా నోటీసు జారించేయడం జరుగుతుందని 15



రోజుల్లోగా ప్రభుత్వానికి కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఈ నోటీసు ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించని



పక్షంలో ఫారం - 2 జారీ చేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించి తన చరాస్థిని తీసుకువెళ్ళని పక్షంలో ఫారం 3 జారీ చేసి చారాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేసేటప్పుడు తగు రీతిలో పంచనామా చేయడం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డిఓ పద్మావతి, తహసీల్దారులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరాలో మునిసిపాలిటీ తీరు సరికాదు

## -మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం వల్ల గత ఐదు రోజులుగా పట్టణంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లు అధికారంలో ఉంటే ఒక్క రోజు కూడా తాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ అధికారులు, పాలక పక్షానికి సరైన అవగాహన లేక నీటి ఎద్దడికి కారణం అయ్యారని విమర్శించారు. నెల రోజుల కింద మరమ్మతులు చేయవలసిన వాల్వ్, పైప్ లైన్లు చేయకపోవడంతో పైపులు పగిలి నీరు వృధాగా పోయిందని దీనివల్ల పట్టణంలో తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఉన్నారు.

# శ్రీ రైజింగ్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ ) ఆగష్టు :24**



సదాశివపేట పట్టణంలోని స్థానిక గురునగర్ కాలనీలో నెల కొనియున్న శ్రీ రైజింగ్ కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల చేత గోపికలు మరియు చిన్ని కృష్ణుని, వేషాధారణలు వేహించి, ఆట పాటలతో , కొలాటాలతో, చిన్నారులచేత దాండియా ఆడిస్తూ, నృత్యాలు చేయిస్తూ , మన భారతదేశ సంస్కృతి ఉట్టిపడేలా శ్రీకృష్ణుని చేత ఉట్టిని కొట్టించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ హైమావతి గారు మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులందరికీ మన భారతదేశ సంస్కృతిని, మరియు పండుగల గురించి తెలియ పరిచేందుకు గాను ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో తల్లిదండ్రుల లోనూ, పిల్లల్లోనూ ఉత్సాహం రెట్టింపవుతుందని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి గారు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులను కాంగ్రెస్ విభాగంలోకి తీసుకోవాలి





## -కాంగ్రెస్ అభ్యున్నతికై మహిళా ఐఎన్టియుసి (ఎఫ్) కృషి

## -ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మహిళా కార్మికులను కాంగ్రెస్ విభాగంలోకి తీసుకోవాలని ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం అన్నారు. శనివారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కలాంబను మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు కార్మిక మహిళలను సైతం కాంగ్రెస్ మహిళా విభాగంలోకి తీసుకోవాలని అప్పుడే గ్రామస్థాయిలో మహిళలు బలోపేతం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి జిల్లాలో మహిళా కమిటీలను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఆల్కలాంబ తదుపరి కార్యాచరణ లో అన్ని విషయాలపై చర్చించి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి (ఎఫ్) జాతీయ అధ్యక్షులు స్వామినాథ్ జైస్వాల్, జాతీయ కార్యదర్శి సాయిబాబా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు బీర్లపల్లి రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల మధుసూదన్ రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాజ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ గోపికల వేషాధారణలో కడ్వల్ ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులు

## అంగరంగ వైభావంగా గోపికల వేషాధారణలో విద్యార్థులు

**(పోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :24**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్వల్ గ్రామ ఎంపిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణ జయంతి వేడుకలను ఘనంగా అంగరంగ వైభావంగ్ జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలు చేపట్టి ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు అందర్నీ అబ్బురుబ పరిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల విశిష్టతపై విద్యార్థులకు స్థానిక ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బన్సీలాల్, ఉపాధ్యాయులు, దర్మేందర్, శివ కూమర్ స్వామి, రమాదేవి, సిఆర్పి శోభ, జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ )ఆగష్టు :24**




సదాశివపవట పట్నంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ రాధిక మరియు చిన్ని కృష్ణుని వేషధారణలో వచ్చి ఆటపాటలతో స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉట్టిని కొట్టడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్,సెక్రెటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి మరియు స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగినది.